## ఎస్‌బిఐ లైఫ్ - సరళ్ పెన్షన్ ఎందుకు?

సొంత స్వేచ్ఛను పొంది, కోరుకున్న జీవితాన్ని ఎల్లప్పుడు జీవించండి, పదవీవిరమణ అనంతరం కూడా, ఎస్‌బిఐ లైఫ్ – సరళ్ పెన్షన్, ఇది మీకు అందిస్తుంది క్రమబద్ధమైన ఆదాయాన్ని, కొనుగోలు ధర యొక్క రాబడితో, ఎలాంటి రాజీ లేకుండా. ఆనందమైన పదవీవిరమణ ఆనందాన్ని పొందేందుకు ప్లాన్ కేవలం కొన్ని సులభమైన పద్ధతుల తో ఆర్థిక స్వేచ్ఛను అందిస్తుంది. ఎస్‌బిఐ లైఫ్ – సరళ్ పెన్షన్, ఇది ఒక ఏకైక ప్రీమియం, వ్యక్తిగత, నాన్–లింక్డ్, నాన్–పార్టిసిపేటింగ్, తక్షణ ఎన్యుటీ ఉత్పత్తి.

## కీలకమైన ప్రత్యేకతలు

- ప్రమాణిత తక్షణ ఎన్యుటీ ప్లాన్‌తో మీ పదవీవిరమణకు భద్రత.
- ప్రీమియం ఎంపికల అందుబాటులోగల రాబడిని ఎంచుకోండి: ఏకైక జీవితం లేదా ఉమ్మడి జీవితం ఎన్యుటీ.
- ఆర్థిక అవసరం ఏర్పడితే ఋణసదుపాయం ఎంపికను పొందవచ్చు.
- నిర్దిష్టమైన తీవ్ర అనారోగ్యం చికిత్స నిర్ధారణ జరిగితే అప్పగింత సదుపాయాన్ని పొందే ఎంపిక.

## అర్హత ప్రమాణం

| | కనీసం | గరిష్ఠం |
|---|---|---|
| ప్రవేశంలో వయసు* (చివరి పుట్టినరోజు ప్రకారం) | 40 సంవత్సరాలు | 80 సంవత్సరాలు |
| ప్రీమియం | దీని ప్రకారం కనీస ఎన్యుటీ వాయిదా, ఎన్యుటీ చెల్లింపు విధానం ప్రకారం చెల్లించవచ్చు. | పరిమితి ఉండదు, బోర్డ్ ఆమోదిత అండర్‌రైటింగ్ పాలసీ ప్రకారం |
| కనీసం ఎన్యుటీ చెల్లింపు (ప్రతి ఇన్‌స్టాల్‌మెంట్‌కి) | నెలనెల : ₹1,000 I ఆరు–నెలలకు : ₹6,000<br>మూడు నెలలకు : ₹3,000 I సంవత్సరానికి : ₹12,000 | పరిమితి ఉండదు, బోర్డ్ ఆమోదిత అండర్‌రైటింగ్ పాలసీ ప్రకారం |
| ప్రీమియం చెల్లింపు వ్యవధి | సింగల్ ప్రీమియం | |
| ఎన్యుటీ చెల్లింపు విధానం | నెలనెల లేదా మూడు నెలలకు లేదా ఆరు–నెలలకు లేదా సంవత్సరానికి | |

*పైన పేర్కొన్న ఉమ్మడి జీవితం ఎన్యుటీస్ సందర్భాలలో వయో పరిమితి ఇరు జీవితాలకు వర్తిస్తుంది.

## ఎన్యుటీ ఎంపికలు

ఎన్యుటెంట్ జీవితకాలమంతా హామీపూరిత ధరతో ఎన్యుటీ చెల్లింపులు కొనసాగుతాయి. ఓ ఎన్యుటెంట్‌గా మీరు దిగువ పేర్కొన్న ఎన్యుటీ ఎంపికలను ఎంచుకోవచ్చు:

1. **జీవితం ఎన్యుటీ, 100% కొనుగోలు ధర** రాబడితో (ఆర్‌ఓపి):** ఎన్యుటెంట్ జీవితకాలమంతా స్థిరమైన ధరతో బకాయిలలో ఎన్యుటీని చెల్లించడం జరుగుతుంది.
   - ఎన్యుటెంట్ మరణిస్తే, భవిష్యత్తులోని అన్ని ఎన్యుటీ చెల్లింపులు ముగిసిపోతాయి మరియు నామిని / చట్టబద్ధమైన వారసులకు కొనుగోలు ధర తిరిగిచెల్లించడం జరుగుతుంది.
2. **చివరిగా బతికివున్నవారు మరణిస్తే, 100% కొనుగోలు ధర** రాబడితో (ఆర్‌ఓపి) ఉమ్మడి జీవితం చివరిగా బతికివున్నవారి ఎన్యుటీ:**
   - ప్రాథమిక ఎన్యుటెంట్ జీవించినంత కాలం స్థిరమైన ధరతో బకాయిల రూపంలో ఎన్యుటీ చెల్లించడం జరుగుతుంది.
   - ప్రాథమిక ఎన్యుటెంట్ మరణించి, భాగస్వామి బతికేవుంటే, భాగస్వామి మరణించేంత వరకు అతని/ఆమె జీవితకాలమంతా అదే మొత్తం ఎన్యుటీని పొందుతూనే ఉంటారు.
   - చివరిగా బతికివున్నవారు మరణించడంతో కొనుగోలు ధరను నామిని/చట్టబద్ధమైన వారసులకు చెల్లించడం జరుగుతుంది.
   - ప్రాథమిక ఎన్యుటెంట్ కంటే ముందే భాగస్వామి మరణించి ఉంటే, అప్పుడు ప్రాథమిక ఎన్యుటెంట్ మరణించడంతో, నామిని/చట్టబద్ధమైన వారసులకు కొనుగోలు ధర చెల్లించడం జరుగుతుంది.

**గమనిక:** పాలసీ కింద లాభాల భద్రతను కొనసాగించేందుకు ఎన్యుటీ ఒప్పందం జారి/పునఃజారీ చేసే సమయంలో, ప్రీమియం అనేది వర్తించే పన్నుల మినహాయింపుతో చెల్లించవలసిన మొత్తం.

**కొనుగోలు ధర అనేది పాలసీ కింద సగటు ప్రీమియం (ఏవైనా ఉంటె వర్తించే పన్నులు, ఇతర చట్టబద్ధమైన సుంకాల మినహాయింపుతో). కొనుగోలు ధర మరియు ప్రీమియం అనే పదాలను ఒకదానితోఒకటి మార్చి వాడడం జరిగింది.

Retirement Plans

SBI Life - Saral Pension

UIN: 111N130V01

SBI Life

మన కోసం. మనవాళ్ళ కోసం.

## నమూనా ఎన్యుటి లాభాల ఉదాహరణ

**వార్షిక ఎన్యుటి చెల్లింపులు వయసు - ₹10 లక్షల కొనుగోలుకు @ 60 సంవత్సరాలు (వర్తించే పన్నులు మినహాయించి)**

| ఎన్యుటి ఎంపికలు | వార్షిక ఎన్యుటి మొత్తం* | కొనుగోలు ధర శాతంగా ఎన్యుటి మొత్తం | మృత్యువు లాభం |
|---|---|---|---|
| జీవితం ఎన్యుటి, 100% కొనుగోలు ధర రాబడితో (ఆర్‌ఓపి) | ₹ 54,148 | 5.41 | ₹ 10,00,000 |
| చివరిగా బతికివున్నవారు మరణిస్తే, 100% కొనుగోలు ధర రాబడితో (ఆర్‌ఓపి) ఉమ్మడి జీవితం చివరిగా బతికివున్నవారి ఎన్యుటి | ₹ 53,481 | 5.35 | ₹ 10,00,000 |

*ఉమ్మడి జీవితం విషయంలో ఇద్దరు ఎన్యుటెంట్స్‌కి అదే వయసును పరిగణలోకి తీసుకోవడం జరుగుతుంది.

## తగ్గింపుల నిషేధం

**సమయ సమయాలకు సవరించబడిన బీమా చట్టం, 1938 సెక్షన్ 41 :**

అ) ఏ వ్యక్తీ, భారతదేశంలోని జీవితాలకు లేదా ఆస్తికి సంబంధించి ఏరకమైన ప్రమాదాలను గురించి ఒక బీమా తీసుకునేందుకు లేదా పునరుద్ధరించేందుకు లేదా కొనసాగించేందుకు ప్రేరేపణగా చెల్లించదగిన కమిషన్ మొత్తంలో లేదా భాగంలో ఏ తగ్గింపును గానీ లేదా పాలసీపై చూపించబడిన ప్రీమియం యొక్క ఏ తగ్గింపునుగానీ ఏ వ్యక్తికి ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ అనుమతించరాదు లేదా అనుమతించేందుకు ప్రతిపాదించరాదు, అలాగే పాలసీని తీసుకుంటున్న లేదా పునరుద్ధరించుకుంటున్న లేదా కొనసాగిస్తున్న ఏ వ్యక్తీ, బీమా చేసే వ్యక్తి ప్రచురించబడిన ప్రాస్పెక్టస్ లేదా పట్టికల ప్రకారం అనుమతించ బడే తగ్గింపు తప్ప, ఏ తగ్గింపును స్వీకరించరాదు.

ఆ) ఈ సెక్షన్ అనుసరించడంలో ఏదైనా వ్యక్తి తప్పు చేస్తే, అలాంటి వ్యక్తికి పది లక్షల రూపాయల వరకు జరిమాన విధించడం జరగవచ్చు.

**Toll-free No.:** 1800 267 9090 | SMS ‘**LIBERATE**’ to 56161 | **Email:** info@sbilife.co.in | **Web:** www.sbilife.co.in
(Between 9.00 am & 9.00 pm)

ఎస్‌బిఐ లైఫ్ – సరళ్ పెన్షన్, ఇది ఒక ఏకైక ప్రీమియం, వ్యక్తిగత, నాన్–లింక్డ్, నాన్–పార్టిసిపేటింగ్, తక్షణ ఎన్యుటి ఉత్పత్తి.

**దురుద్దేశమైన ఫోన్ కాల్స్ మరియు ఊహాజనితమైన/మోసపూరితమైన ఆఫర్స్‌తో జాగ్రత్తగా ఉండండి.**
ఇన్సూరెన్స్ పాలసీల అమ్మకం, బోనస్ ప్రకటించడం లేదా ప్రీమియం పెట్టుబడి వంటి ప్రక్రియలలో IRDAI ప్రమేయం కలుగచేసుకోదు. అటువంటి ఫోన్ కాల్స్ అందుకున్న ప్రజలు పోలీసులకు ఫిర్యాదు చేయవలసిందని మనవి.

ప్రమాదాంశాలు, నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాలకోసం దయచేసి విక్రయాన్ని ముగించేందుకు ముందు, సేల్స్ బ్రోచర్‌ని శ్రద్ధగా చదవండి. ఎన్యుటి లాభాలు ఎన్యుటెంట్ ఎంచుకున్న ఎన్యుటి ఎంపిక మరియు ఎంచుకున్న ఎన్యుటి చెల్లింపుల పైన మరియు ఎన్యుటి కొనుగోలు సమయంలో వర్తించే ఎన్యుటి ధరల పైన ఆధారపడి ఉంటాయి, వీటిని ఎన్యుటెంట్(ల)కు చెల్లించడం జరుగుతుంది. పైన పేర్కొన్న వ్యాపార చిహ్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాది మరియు లైసెన్స్ కింద ఎస్‌బిఐ లైఫ్ ద్వారా వాడడం జరుగుతుంది. ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్. రిజిస్టర్డ్ మరియు కార్పొరేట్ ఆఫీస్ : నటరాజ్, ఎమ్. వి. రోడ్ అండ్ వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే జంక్షన్, అంధేరి (తూర్పు), ముంబయి–400 069. **IRDAI రిజిస్టర్డ్ నం. 111.** CIN: L99999MH2000PLC129113.

NW/2R/ver1/01/22/SP/TEL